క్లుప్తంగా

కొండలమ్మ ఆలయంలో భక్తుల సందడి



గుడ్లవల్లేరు: కొండలమ్మకు భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయంలో ఆదివారం క్యూలైనుల్లో భక్తులు బారులు తీరి కనిపించారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లు సమర్పించారు. ఏర్పాట్లను ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి పర్యవేక్షించారు.

వృద్ధులకు అన్నదానం



పామర్రు: వృద్ధులకు సేవ చేయాలని పామర్రు కళా పరిషత్ అధ్యక్షుడు త్రివిక్రమరావు అన్నారు. బందరు రోడ్డులోని వాసవి వృద్ధ శరణాలయంలో జొన్నలగడ్డ సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు సురేష్ వితరణతో ఆదివారం వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు పీఎంఎస్ ప్రసాద్, డైరెక్టర్ వైఎస్ఎన్ ప్రసాద్, శరణాలయం నిర్వాహకుడు ఘంటసాల భరతుడు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరించాలి



పామర్రు: క్రీస్తు బోధనలు అనుసరించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. గుడివాడ రోడ్డులో పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గాస్పల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పెనుయేలు గాస్పల్ హాల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీస్తు సువార్త సభలు ఆదివారం ముగిశాయి. ముఖ్యఅతిథి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షమ, దయ వంటి గుణాలు అలవర్చుకోవాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాస్టర్ల సంక్షేమం కోసం వేతనాలు అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పెనుయేలు గాస్పల్ హాల్ సభ్యులు, క్రీస్తు విశ్వాసులు పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై దాడి

యలమర్రు(పెదపారుపూడి): యలమర్రు శివారులో నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై ఆదివారం దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ పల్లా నాగకల్యాణి తెలిపారు. వివరాల ప్రకారం యలమర్రు శివారులోని మర్రివాడ రోడ్డు డొంక సమీపంలో కొన్ని రోజులుగా కోడి పందేలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చింది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిఘా ఉంచి దాడులు చేశారు. దాడిలో 8 మంది జూదరులు, కోడి, సుమారు 9 వేల నగదును స్వాధీనం చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగ కల్యాణి పేర్కొన్నారు.

పెద్దింట్లమ్మ దేవస్థానానికి పోటెత్తిన భక్తులు



కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర ముగిసిన తర్వాత మొదటి ఆదివారం కావడంతో సమీప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో గోపాలరావు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. టీటీడీ మాజీ చైర్మన్, కైకలూరు మాజీ ఎమ్మెల్యే కనుమూరి బాపిరాజు, అన్నపూర్ణమ్మ దంపతులు పెద్దింట్లమ్మ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుమారులు వినయ్, శ్యామ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

విజయానికి మారుపేరు జగనన్న

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



పామర్రులో పార్టీ వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, నేతలు

పామర్రు: విజయానికి మారుపేరు జగనన్న అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. పామర్రులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద, చిన్న పాల సేకరణ కేంద్రం, యలమర్రు రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పోరాటాలే శ్వాసగా, తిరుగులేని నాయకత్వం కల్గిన వైఎస్సార్ సీపీ ప్రజా విశ్వాసంతో అధికారంలో వచ్చిందన్నారు. ప్రతి కార్యకర్తా.. సైనికునిలా పని చేసి పార్టీ అభ్యున్నతికి శ్రమించాలని కోరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అందరూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, అరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, డీడీ ప్రసాద్, మద్దుల సుబ్రహ్మణ్యం, కె.నరసింహారావు, ఎ.శ్రీహరి, బి. అప్పిరెడ్డి, ఎన్.సింహాచలం, మధురెడ్డి, కుందేటి రాణి, ఎస్.రాంబాబు, కె. కృష్ణదాసు తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండల కేంద్రం పెదపారుపూడి సెంటర్‌లో స్థానిక పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, పలువురు సర్పంచ్‌లు, నాయకులు వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. అనంతరం బాణసంచా కాల్చారు. కేక్ కోసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జాజుల శ్రీనివాసరావు, వేమూరి మోహన్, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ గోళ్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు పుణుకొల్లు శివరామప్రసాద్, పాతూరి రమేష్, ప్రత్తిపాటి హర్షవర్ధన్, నాగదేశి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు జాజుల నాగరాజు, జూపల్లి వెంకట్రావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలంలోని పెదపూడి-కూచిపూడి ప్రధాన కూడలిలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ కొండేటి ఇందిర పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం, కావూరి భానుమూర్తి, కాటూరి శ్రీకాంత్, కె.అమర్, ఈవే నాగేశ్వరరావు, అయ్యంకి నాగార్జున, డాక్టర్ విష్ణువర్ధనరావు, నాగభూషణం, శ్రీను, సహదేవుడు,వై శ్రీనివాసరావు, కిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు



కూచిపూడి–పెదపూడి ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు



వల్లూరుపాలెంలో ..

గుడివాడటౌన్: స్థానిక శరత్ టాకీస్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. కేక్ కోసి నేతలు, కార్యకర్తలు, అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి మొక్కవోని ధైర్యంతో పార్టీ ఏర్పాటు చేశారన్నారు. నాడు కేంద్రంలోని సోనియాగాంధీ ప్రభుత్వ వత్తిళ్లు, రాష్ట్రంలోని స్వపక్షం, ప్రతిపక్షం, ఎల్లో మీడియా దాడులను ఎదుర్కొంటూ వైఎస్సార్ సీపీ పార్టీని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డిని తమ కుటుంబ సభ్యులుగా గుర్తించడమేకాక వైఎస్సార్‌సీపీని సొంతపార్టీగా భావించి అండగా నిలిచారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో సైతం ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తమ మద్దతును జగన్‌మోహన్‌రెడ్డికి తెలిపి ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు. సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, ఎంవీ నారాయణరెడ్డి, పార్టీ అధ్యక్షులు గొర్ల శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ, మాజీ కౌన్సిలర్‌లు వీరిశెట్టి నరసింహారావు, మాదాసు వెంకట లక్ష్మీకుమారి, నేతలు కృష్ణమోహన్, రమణకుమార్, వెంపటి సైమన్, సింగిరెడ్డి గగారిన్, అల్లం రామ్మోహన్, ఏలేటి విలియంజోషి, ఆంజనేయ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



పెదపారుపూడిలో ..

తోట్లవల్లూరు: మండలంలోని వల్లూరుపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు కాసరనేని అనూరాధ, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షురాలు మురాల గంగమ్మ, నేతలు మేరుగు భీమారావు, పరసా కొండలు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి

కైకలూరు: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం కైకలూరు సంతమార్కెట్ సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి జయమంగళ వెంకటరమణ భారీ కేక్ కోసి పంచారు. కైకలూరు ఎంపీపీ అడవి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మరో మూడు దశాబ్దాలకు పైగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతారనే నమ్మకం అభిమానులకు ఉందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా 2011లో వైఎస్సార్‌సీపీ పేరును సీఎం జగన్ ప్రకటించారన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జయమంగళ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నవరత్న కుమారి, ఏఎంసీ చైర్‌పర్సన్ పుష్పలత, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు శివాజీ, జెడ్పీటీసీ బేబి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎంపీటీసీ సభ్యులు రామకృష్ణ, శికళ, సూర్యనారాయణరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బాలరామరాజు, నాయకులు నరసింహారావు, పాట్రిక్‌పాల్, శ్యామ్‌సుందర్, సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్‌లు రామతులసి, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



కైకలూరులో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డీఎన్నార్, జయమంగళ

- కలిదిండి సెంటర్‌లో జరిగిన వేడుకల్లో నాయకులు కందుల వెంకటేశ్వరరావు, షేక్ చాన్ బాషా, ఆకుల మురళీ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.
- ముదినేపల్లి రూరల్: స్థానిక సొసైటీ అధ్యక్షుడు పైడిపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ నున్న పద్మావతి, నేతలు బందెల ప్రభాకర్, నేతల ప్రవీణ్, నున్న కనకరాజు, దాసరి మధు, నున్న రామాంజనేయులు తదితరులు ల్గొన్నారు.

200 మందికి ఉచిత వైద్య పరీక్షలు



పామర్రు: జేసీఐ గుంటూరు గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం పామర్రు లయన్స్ క్లబ్ సేవా భవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కడప పది రూపాయల డాక్టర్‌గా పేరుగాంచిన డాక్టర్ సూరి పరి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. షుగరు, బీపీ వ్యాధి గ్రస్తులు ఎండలో ఎక్కువగా తిరగటం మంచిది కాదని సూచించారు. దంత వైద్య నిపుణులు అనూప్ కుమార్ లావణ్యలు దంత వైద్య పరీక్షలను చేశారు. చార్టర్ ప్రెసిడెంట్ మోర్ల భవన, గ్రీన్ సిటీ అధ్యక్షులు జేసీ దినేష్‌ల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా రోగులు ఉచిత వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో గ్రీన్ సిటీ సెక్రటరీ వి.శివకృష్ణ, ప్రాజెక్టు చైర్మన్ కొండా, కో ఆర్డినేటర్లు షైని, శ్రీను, చిన్ని, సాంబ, రాజేష్ పాల్గొన్నారు.

రచయిత్రి విజయశ్రీముఖికి సత్కారం



పామర్రు: తమ రచనల ద్వారా సమాజంలో చైతన్యం కలిగించడానికి కృషి చేసే రచయితలను గుర్తించి గౌరవిస్తే మరిన్ని రచనలు వస్తాయని పామర్రు కళా పరిషత్ అధ్యక్షులు ఎన్.త్రివిక్రమరావు అన్నారు. ఉత్తమ రచయిత్రిగా అవార్డు పొందిన పామర్రు కళా పరిషత్ సభ్యురాలు, రచయిత్రి సాహితీ వేత్త మద్దిరాల విజయ శ్రీముఖిని ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఈనెల 11న సిరి కోన సాహితీ అకాడమి పంచ వర్ష సాహిత్య ఉత్సవాల్లో భాగంగా శ్రీముఖిని ఉత్తమ రచయిత్రిగా గుర్తించి అవార్డును అందజేశారన్నారు. శ్రీముఖి మాట్లాడుతూ తనకు వచ్చిన రూ.11,116 నగదు పురస్కారాన్ని కళా పరిషత్ ద్వారా పేద కళాకారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు పీఎంఎస్ ప్రసాద్, డైరెక్టర్లు చాగంటిపాటి అజయ్, పొడుగు ప్రభాకర్, కోగంటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కైకలూరు జెడ్పీ పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు

కైకలూరు: పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. కైకలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1969–70 పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 25 మంది కైకలూరు బృందావనం గేటెడ్ కమ్యూనిటీ హాలులో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థుల్లో కైకలూరు మండల మాజీ ఎంపీపీ నర్సిపల్లి అప్పారావు, న్యాయవాదులు గొర్తి ప్రభాకర దీక్షితులు, రుద్రపాక రత్నారావు, సికిందర్, శ్యామలరావులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి స్నేహితులు హాజరయ్యారు.

నేటి నుంచి ఆర్బీకేల్లో గ్రామ సభలు

కైకలూరు: ఈ – క్రాప్ పంట నమోదులో సామాజిక తనిఖీల కోసం సోమవారం నుంచి మండలంలోని పలు ఆర్బీకే కేంద్రాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిణి ఆర్.దివ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23 ఏడాదికి రబీ పంట నమోదులో మండలంలో 2428 ఎకరాలు ఈ – క్రాప్ చేశామని పేర్కొన్నారు. మార్పులు, చేర్పుల కోసం 13న వేమవరప్పాడు, 14న తామరకొల్లు, 15న ఆచవరం, 16న రాచపట్నం గ్రామాల ఆర్బీకేలలో సభలు జరుగుతాయని వివరించారు.

ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి

కైకలూరు: జగనన్న గ్రీన్ విలేజ్‌లో ఇంటి నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. ఏలూరు రోడ్ గ్రీన్ విలేజ్‌లో జరుగుతున్న పనులను ఆదివారం పరిశీలించారు. అర్త హోమ్స్ సంస్థ తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. బ్యాంకుల నుంచి లోన్లు అందిస్తున్నామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ఆరుతెగలపాడులో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు(కలిదిండి): ప్రజా సమస్యల పరిష్కారానికి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. కలిదిండి మండలం కాళ్లపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని చింతలమోరు, ఆరుతెగలపాడు గ్రామాల్లో 189వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం జరిగింది. తొలుత చింతలమోరు సెంటర్‌లో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. గ్రామాల్లో ప్రజలు తాగునీటి పైపులైన్లు, డ్రెయిన్లు, విద్యుత్ స్తంభాలు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఆయన సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు కనక దుర్గారాణి, నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పేటేటి రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ తోకల జగన్మోహన్ రావు, ఉపసర్పంచ్ పీతల రాజబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, నాయకులు నున్న భగవానులు, చెన్నంశెట్టి సోమేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలపాల వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఫీవర్ సర్వే

మండవల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఏఎన్ఎంలు ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.అనీల ఆదివారం పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



భుజబలపట్నంలో ఎమ్మెల్యే డీఎన్నార్ సమక్షంలో పార్టీలో చేరుతున్న ఏలూరు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి నరసింహులు

కైకలూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ అభ్యర్థి జయమంగళ వెంకటరమణ అన్నారు. భుజబలపట్నంలో పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం జెండాను ఎగురవేసి కేక్ కోశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మత్తే మేజర్ నరసింహులు, టీడీపీ నేతలు సదర్ల చిట్టిబాబు, రామచంద్రరావు, యేసుపాదం, నరేష్, సుందరరావు, వట్టిప్రోలు ప్రేమానందం, దాసరి ఏలేషారావు, పాము లరావు, జొన్నగడ్డల జాన్, బల్లవరపు జయరాజు, కూరెళ్ల హనోకు, పి.దేవదానం, గుజ్జుల లక్ష్మణ్‌లకు డీఎన్నార్, జయమంగళ వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ గురజాల రామతులసి, ఎంపీటీసీ సభ్యులు పెన్మెత్ససూర్యనారాయణ రాజు పాల్గొన్నారు. కొట్టాడ పంచాయతీ పరిధి జంగంపాడులో గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ అభ్యర్థి జయమంగళ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిద్ధాబత్తుల సువర్ణ, ఉపసర్పంచ్ మల్లు శేషారత్నం, కొల్లాటి శ్రీనివాసరావు, మైలు కొండయ్య, పెదసింగు గోపాలకృష్ణ, కొప్పనాతి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై అప్రమత్తంగా ఉండాలి

కార్డియాలజిస్ట్ తోట ప్రేమ్

మచిలీపట్నంటౌన్: గుండె జబ్బులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కార్డియాలజిస్ట్ తోట ప్రేమ్ అన్నారు. ఈడేపల్లిలోని సత్యసాయి సేవా సమితి భవనంలో ఆదివారం గుండె జబ్బులు, నివారణ చర్యలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రేమ్ మాట్లాడుతూ గుండెకు సంబంధించిన జబ్బులను ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. హృద్రోగ సమస్యలతో బాధపడే వారు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షల ద్వారా వ్యాధి తీవ్రతను గుర్తించి వైద్యం పొందితే ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ స్థితికి చేరే ప్రమాదం ఉందన్నారు. వైద్యులు శివ ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, లీలారాణి, రాంబాబు పాల్గొని పలు వ్యాధులపై అవగాహన కల్పించారు.

ఉమ్రా యాత్రికులకు సత్కారం



గుడివాడటౌన్: ఉమ్రా యాత్రకు వెళ్లడం పరమ పవిత్రమని వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. ఆదివారం ఉమ్రా యాత్రకు వెళుతున్న వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌ను ముస్లింలు సత్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు తాజ్, కరీముల్లా, బేగ్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల ఐక్యతకు జాతర

కొండిపర్రు(పామర్రు): గ్రామాల్లో ఐక్యతకు జాతర వంటి మహోత్సవాలు ఉపయుక్తమవుతాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. కొండిపర్రు గ్రామంలో ఆదివారం నిర్వహించిన గంగానమ్మ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పాల్గొన్నారు. గంగానమ్మ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరతో గ్రామంలో సోదర భావం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తలారి మహేష్, సర్పంచ్ మట్టా వినయ్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నేత మున్నంగి శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన రేణుక పుట్టలాంబ బ్రహ్మోత్సవాలు



గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం జనార్ధనపురంలోని శ్రీ రేణుక పుట్టలాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 2వ తేదీన మొదలై ఆదివారం ముగిశాయి. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం పూలు, గాజులతో అలంకరించి భక్తుల దర్శనానికి ఉంచారు. అనంతరం భక్తులకు భారీ అన్నసమారాధన చేశారు.